క్లుప్తంగా

ఉపాధ్యాయినికి సన్మానం



పొదలకూరు : స్థానిక డీఎన్నార్ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయ్ పూలే జయంతి వారోత్సవాల్లో భాగంగా యూటీఎఫ్ శాఖ ఉపాధ్యాయినికి పూలే అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మ్యాథ్స్ టీచర్ జ్యోతిని పాఠశాల టీచర్లు సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం పెర్సిస్, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

బీటీఏ సభ్యత్వ నమోదు



బీటీఏ క్యాలెండర్‌ను ప్రదర్శిస్తున్న టీచర్లు

పొదలకూరు : మండలంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ వరుసగా మూడో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం చేపట్టింది. ఈ సందర్భంగా ఆర్‌వైపాళెం, అల్లుర్తి, పులికల్లు, ఇనుకుర్తి, పొదలకూరు పాఠశాలల్లో సభ్యత్వ నమోదును చేపట్టారు. బీటీఏ రాష్ట్ర కార్యదర్శి వి.రఘు, మండలాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హజరత్తయ్య, కె.శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సుల్తానా

మనుబోలు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేదలందరికీ మెరుగైన వైద్యసేవలు అందిస్తామని వైద్యాధికారి డాక్టర్ మోహసీన్ సుల్తానా అన్నారు. మనుబోలు పీహెచ్‌సీ వైద్యాధికారిగా ఆమె శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ సుబ్బరాజు డిసెంబర్ చివర్లో పదవీ విరమణ చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో ప్రకాశం జిల్లా డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో పనిచేస్తున్న మోహసీన్ సుల్తానా బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు చేశారు. ఆమె వెంట వైద్యులు గేయ పూజిత, సీహెచ్‌ఓ రాజయ్య, పీహెచ్ఎన్ జయశీల, ఫార్మాసిస్ట్ పద్మజ, స్టాఫ్‌నర్స్ సుజాత, కవిత, సుప్రియ ఉన్నారు.

డ్వాక్రా మహిళలకు శిక్షణ



మాట్లాడుతున్న ఏపీఎం రుక్మిణి

కొడవలూరు: స్థానిక సంఘమిత్ర కార్యాలయంలో 'లాక్‌పతి దీదీ' పథకంపై శనివారం డ్వాక్రా మహిళలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం ఎస్.రుక్మిణి మాట్లాడుతూ ఒక కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష పైన ఆదాయం(ఖర్చులు పోను) కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. అయితే రెండేళ్లకు పైగా సీనియారిటీ ఉన్న డ్వాక్రా గ్రూపుల సభ్యులు మాత్రమే ఈ పథకం కింద వర్తిస్తారన్నారు. అర్హులైన సభ్యులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా వృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో సీసీలు ఉదయ్‌కుమార్, సుకన్య, మమత, శోభ, శ్రీదేవి, అకౌంటెంట్ మమత పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంధ మహోత్సవం



గంధోత్సవంలో భాగంగా అన్నదానం

వెంకటాచలం: మండల కేంద్రంలోని నాగూర్ మీరయ్య నిషాన్ దర్గా 54వ గంధ మహోత్సవం శనివారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిపి, భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దర్గా కమిటీ సభ్యులు ఇంతియాజ్, షేక్.బాబు, నసురుద్దీన్, నిజాముద్దీన్, అమూరుద్దీన్, రోషన్ జమీర్, ఫక్రుద్దీన్, సిరాజుద్దీన్, నయూమ్, ఫిరోజ్‌ఖాన్, అక్మల్ పాల్గొన్నారు.



సామాజిక సాధికార సభలో మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీ పాలనకు చేతులెత్తి మద్దతు తెలుపుతున్న ప్రజలు

బడుగుల విజయోత్సాహం

- నినదించిన ముత్తుకూరు

సర్వేపల్లి నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాల విజయోత్సాహానికి ముత్తుకూరు మండల కేంద్రం వేదికగా నిలిచింది. వేలాదిగా తరలివచ్చిన జనసందోహం మధ్య సామాజిక సాధికార బస్సు యాత్ర సూపర్ సక్సెస్ అయింది. సంక్షేమ పథకాల అమలు నుంచి రాజ్యాధికారం వరకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జరిగిన మేలును ప్రజాప్రతినిధులు వివరిస్తుంటే వేలాదిగా తరలివచ్చిన ప్రజలు మద్దతు పలికారు. వచ్చే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తామని ముక్తకంఠంతో నినదించారు.

– సాక్షి నెట్‌వర్క్



సాధికార బస్సు యాత్ర కోసం మిద్దెపై వేచి ఉన్న ప్రజలు



సామాజిక సాధికార బస్సు యాత్రలో నాయకులకు హారతులు పడుతున్న ప్రజలు



కేరళ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శన



వైఎస్సార్‌సీపీ జెండాలతో యాత్రలో పాల్గొన్న ప్రజలు

ఎవరెన్ని కుట్రలు పన్నినా సీఎంను అడ్డుకోలేరు

- ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు : ప్రతిపక్ష నేతలు ఎన్ని కుట్రలు పన్నినా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అడ్డుకోలేరని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరు మండల కేంద్రంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే రూ.3 వేల పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూశారని, అందువల్లే ప్రతిఒక్కరికీ మేలు జరిగేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల ఇంటికే పథకాలను చేరవేయడం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. పక్క రాష్ట్రాల్లో పింఛన్ల కోసం ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఏపీలో అర్హతే ప్రామాణికంగా పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

పట్టాల పంపిణీ

మండలంలోని పోతిరెడ్డిపాళెం రైతులకు శాశ్వత భూ హక్కు పత్రాలను ఎమ్మెల్యే ప్రసన్న అందజేశారు. గ్రామానికి చెందిన 225 మంది రైతులకు గానూ 183 మందికి ఇటీవల పట్టాలు అందజేయగా, మిగిలిన 45 మందికి ఆయన శనివారం అందజేశారు. అనంతరం ఆడుదాం ఆంధ్రా క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజత్ కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీహరి, సచివాలయ మండల కన్వీనర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



కొత్త పింఛన్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

విజయవంతం చేయాలి

కోవూరు : మండలంలో ఈనెల 10వ తేదీ నుంచి ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి పోటీలను విజయవంతం చేసేలా ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీహరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రౌండ్ ఇన్‌చార్జిలు, పీడీలతో ఆయన శనివారం ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఏ మైదానాల్లో ఎలాంటి పోటీల నిర్వహణపై ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ రహీమ్, ఫిజికల్ డైరెక్టర్లు పి.రమణయ్య, దేవిక, డెలీలా, పీఈటీ వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీహరి

పూర్వ విద్యార్థుల దాతృత్వం

ముత్తుకూరు : మండలంలోని బ్రహ్మదేవి జెడ్పీ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన అదనపు గదిని శనివారం ప్రారంభించారు. 2002–03 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు నగదు పోగుచేసి అదనపు గదిని నిర్మించారు. ఈ సందర్భంగా వారి దాతృత్వాన్ని స్థానికులు కొనియాడి సత్కరించారు.



అదనపు గదిని ప్రారంభిస్తున్న పూర్వ విద్యార్థులు

హుండీ కానుకల లెక్కింపు

- రూ.6.30 లక్షల రాబడి

ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నంలో ఉన్న చాముండేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారి హుండీ కానుకల లెక్కింపు శనివారం జరిగింది. ఇందులో రూ.6,30,312ల రాబడి వచ్చిందని ఆలయ ఈఓ బండి శాంతయ్య తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి కె.సుధీర్, కెనరా బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీహరి పాల్గొన్నారు.

గ్రామసభకు 37 వినతులు

ఇందుకూరుపేట : మండలంలోని కొమరిక, సోమరాజుపల్లి గ్రామాల్లో శనివారం జరిగిన గ్రామ సభల్లో రీసర్వేకు సంబంధించి 37 వినతులు అందాయని డిప్యూటీ తహసీల్దార్(రీసర్వే) రవికుమార్ తెలిపారు. కొమరికలో 27 అర్జీలు అందగా, సోమరాజుపల్లిలో 10 వచ్చాయని ఆయన వివరించారు. వీటిని త్వరితగతిన పూర్తి చేస్తామని డీటీ పేర్కొన్నారు.

నేడు వీరంపల్లికి మంత్రి కాకాణి

మనుబోలు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం మండలంలోని వీరంపల్లి గ్రామానికి రానున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరుగనున్న కార్యక్రమంలో పింఛన్లను మంత్రి పంపిణీ చేస్తారని తెలియజేశారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : నగర పంచాయతీ పరిధిలోని అల్లూరు కాలువ వద్ద శుక్రవారం రాత్రి ఓ వ్యక్తి మద్యం బాటిళ్లతో పోలీసులకు దొరికాడు. పోలీసుల వివరాల మేరకు.. బుచ్చిరెడ్డిపాళెం మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన జడపల్లి కిష్టయ్య అల్లూరు కాలువ వద్ద పరిమితికి మించి మద్యం బాటిళ్లు కలిగి ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. అతని దగ్గర ఉన్న 17 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహేంద్ర తెలిపారు.

డిగ్రీ పరీక్షలకు ఆరుగురి గైర్హాజరు

వెంకటాచలం: వీఎస్‌యూ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో శనివారం జరిగిన డిగ్రీ ఐదో సెమిస్టర్ పరీక్షకు ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని డాక్టర్ ఆర్.మధుమతి తెలిపారు. మొత్తం 27 మంది విద్యార్థులకు 21 మంది హాజరయ్యారని తెలియజేశారు.

క్రీడలకు తగిన ప్రోత్సాహం



కొడవలూరులో క్రీడాదుస్తులు పంపిణీ చేస్తున్న చలపతిరావు



కొడవలూరు : యల్లాయపాళెంలో..

- డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు

కొడవలూరు : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలకు తగిన ప్రోత్సాహం అందిస్తున్నారని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడాకారులకు శనివారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే గొప్ప భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం, ఎంఈఓలు జి.వసంతకుమారి, ఎస్.అంకయ్య, ఎంపీపీ జి.జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు జి.రాధాకృష్ణ, ఎం.బ్రహ్మానందరెడ్డి, ఎస్కె.షబ్బీర్, టి.సురేష్, అంకమరాణి, డి.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతో బంగారు భవిత

క్రీడలతో బంగారు భవిష్యత్తు పొందవచ్చని విజయ డెయిరీ డైరెక్టర్ ఇసనాక సునీల్‌రెడ్డి సూచించారు. మండలంలోని యల్లాయపాళెం సచివాలయంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు ఎరగాల పెంచలయ్య, పంచాయతీ కార్యదర్శి శీనయ్య పాల్గొన్నారు.

యూరియా విషయంలో ఆందోళన వద్దు

కోవూరు : రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని వ్యవసాయ సహాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం రైతుభరోసా కేంద్రంలో రైతులకు యూరియా బస్తాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పడుగుపాడులో ఉన్న యార్డుకు ఆదివారం 2,600 టన్నుల యూరియా వస్తోందని, రైతులు యూరియా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రధానంగా శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన మేరకు యూరియాను వాడుకోవాలన్నారు. అధిక యూరియా వాడకం వల్ల అగ్గితెగులు, పాముపొడ తెగులు సోకే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.



యూరియాను పంపిణీ చేస్తున్న వ్యవసాయాధికారులు

సామాజిక పింఛన్ల పంపిణీ



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: పింఛన్ అందజేస్తున్న కౌన్సిలర్

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: బుచ్చి నగర పంచాయతీ పరిధిలోని 7, 9, 10వ వార్డుల్లో కౌన్సిలర్లు శనివారం వైఎస్సార్ పింఛన్ల కానుకను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ఎక్కడా లేనివిధంగా రూ.3 వేల పెన్షన్ ఇవ్వడం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ గొప్పతనమని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు షేక్ షకీలాబేగం, మల్లారెడ్డి, శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విడవలూరు: నరసమ్మకు పింఛన్ అందజేత

- విడవలూరు: మండల కేంద్రంలో రూ.3 వేల పింఛన్ పంపిణీ కార్యక్రమం రెండో రోజు శనివారం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వలంటీర్ క్రాంతికుమార్ పాల్గొన్నారు.